క్లుప్తంగా

లక్ష్మిగార్డెన్ కాలనీ కార్యవర్గం నియామకం



కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి తుర్కయంజాల్‌లోని లక్ష్మిగార్డెన్ కాలనీ కార్యవర్గాన్ని ఆదివారం కాలనీలో మాజీ అధ్యక్షుడు కె నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భాస్కర్ రావు, ఉపాధ్యక్షుడిగా రాజవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ రెడ్డి, కోశాధికారి, అశోక్ గౌడ్, ముఖ్య సలహాదారుడిగా రామ్‌రెడ్డి, మల్లేశం, యాదగిరి, జంగారెడ్డి, రాములు, శివశంకర్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.

వైభవంగా గణనాథుడి నిమజ్జనం



పూజలో పటోళ్ల కల్యాణ్, అరవింద్ శర్మ

దిల్‌సుఖ్‌నగర్: వినాయడిని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు కల్యాణ్, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ వాసవీ కాలనీలోని జైరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జనం శనివారం రాత్రి నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా వాసవీకాలనీకి చెందిన గణనాథుడి మొదటి లడ్డూ దామోదర్ రూ.8లక్షలు, రెండవ లడ్డూ సుకుమార్ రూ. 4.50 లక్షలు, మూడవ లడ్డూ సంజన రూ. 3.72 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ సేవా సమితి ప్రతినిధులు ప్రీతం, వెంకట్, శేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతాం



మాట్లాడుతున్న చంద్రమోహన్

దిల్‌సుఖ్‌నగర్: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో సీపీఐ(ఎం) పార్టీ 5వ శాఖ మహా సభ నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలన్నారు. ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకునే నాథులే లేరన్నారు. ఎర్రజెండా పార్టీ మాత్రమే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. అనంతరం ఎన్టీఆర్‌నగర్ సీపీఐఎం శాఖ కార్యదర్శిగా ఎం. గోపీనాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీనివాస్, వీరయ్య, రాజు, పద్మ, వెంకన్న, రాంచందర్ పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయండి

మీర్‌పేట: సెప్టెంబరు 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న పీడీఎస్‌యూ 50వ వసంతాల స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని పీవైఎల్ (ప్రోగ్రెసివ్ యూత్ లీగ్) బాలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూర్ భీమేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి బాలాపూర్ చౌరస్తాలో స్వర్ణోత్సవ సభ వాల్‌పోస్టర్‌లను పీవైఎల్ సభ్యులు ఆవిష్కరించారు. నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. పీడీఎస్‌యూ కోట్లాది మంది విద్యార్థులకు మార్గదర్శమైందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కారేమోల రాకేశ్, సభ్యులు శంకర్, మహేశ్, చాగంటి ప్రవీణ్, నరేందర్, ప్రవీణ్, జగదీశ్, వసంత్, అరుణ్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంత్యోత్సవాలు

కందుకూరు: శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని నేదునూరులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం నాయకులు సిరిగిరి ముకుందాచారి, రామకృష్ణాచారి, బ్రహ్మాచారి, ఈశ్వర్‌చారి, నర్సింహాచారి, దేవజీ శ్రీనివాస్, జగన్‌చారి, గణేశ్‌చారి, మధుసూదనాచారి, సద్గుణాచారి, పవన్‌చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, రాకేశ్‌గౌడ్, రవీందర్‌గౌడ్, సోమరాజు వెంకటేశ్ పాల్గొన్నారు.

ఫోర్త్‌సిటీతో కల్వకుర్తికి మహర్దశ

- సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో దక్షిణ తెలంగాణ అభివృద్ధి
- కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి
- పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫోర్త్‌సిటీతో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి మహర్దశ రానుందని పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయిల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వెనుకబాటుకు గురైన దక్షిణ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో శరవేగంగా అభివృద్ధి చెందనుందన్నారు. మాజీమంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసే అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. సీఎం రేవంత్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫోర్త్‌సిటీ, రీజినల్ రింగ్‌రోడ్డు నేపథ్యంలో కల్వకుర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ విషయంలో రాజకీయాలకు చోటులేకుండా ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ఫోర్త్‌సిటీ ద్వారా ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎన్నో ఏళ్లుగా దక్షిణ తెలంగాణ వెనుకబాటుకు గురవుతుందని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించినా ఆ పార్టీ నేతల్లో మార్పు రావడంలేదని, మాజీ మంత్రి కేటీఆర్ ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రజాపాలనపై అక్కసు వెల్లగక్కడమే ఇందుకు నిదర్శనమన్నారు. మాజీమంత్రి ప్రశాంత్‌రెడ్డి ఎలాంటి వాస్తవాలు తెలుసుకోకుండా రీజినల్‌రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌పై మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డిపై విమర్శలు చేయడం తగదన్నారు. సీఎం రేవంత్, ఎమ్మెల్యే కసిరెడ్డిలపై ఎవరూ విమర్శలు చేసినా సహించమన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మాజీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, మాజీ ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మండ్లి రాములు, మోహన్‌రెడ్డి, ధనుంజయ, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, డోకూరి ప్రభాకర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, గూడురి భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, చందోజీ, చేగూరి వెంకటేశ్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, ఖాదర్, షర్ఫుద్దీన్, అజీం, కృష్ణ, రామకృష్ణ, శ్రీశైలం, ఫరీద్, సురేశ్‌నాయక్, శేఖర్, మహేశ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయండి

- ఇరువైపులా కోతకు గురైన బీటీ రోడ్డు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



కోతకు గురైన సింగిల్ రోడ్డు

తలకొండపల్లి: అది కడ్తాల్–కల్వకుర్తి ప్రధాన రహదారి. నిత్యం వేలాదిగా వాహనాలు వెళ్తుంటాయి. అందులోను అది సింగిల్ బీటీ రోడ్డు, రోడ్డు కిరువైపులా కోతకు గురై పూర్తిగా ధ్వంసమైంది. అది కోతకు గురవ్వడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు పోయే దారి లేక వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ విషయాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. మండల పరిధిలోని తుమ్మలకుంట తండా, పడకల్ గేట్ సమీపంలోని సింగిల్ రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కిరువైపులా కోతకు గురయ్యాయి. మట్టి కొట్టుకుపోయింది. రోడ్డంతా గుంతలమయంగా మారింది. ఈ ప్రాంతం నుంచి హైదరాబాద్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, శ్రీశైలం, తదితర పట్టణాలకు వందల్లో వాహనాలు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తాయి. కోతకు గురైన రోడ్డు వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పటికైనా ఈ విషయంలో అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు నిర్వహించి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా మద్దెలమ్మ పండుగ



కాత్యాయనీ దేవి పూజలో పద్మశాలి సంఘం నాయకులు

ఆమనగల్లు: పట్టణంలోని మద్దెలమ్మగుట్టపై ఆదివారం మద్దెలమ్మ పండుగను పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాత్యాయనీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలిసంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, అప్పం శ్రీను, శివలింగం, గుజ్జరి ప్రవీణ్, గాజుల శ్రీను, సత్యరాములు, కోట అశోక్, ఈశ్వరయ్య, ఎంగలి రమేశ్, మధుసూదన్, వాసు, అప్పం రాఘవ, రఘు, శ్రీను, నిరంజన్, రవి, అప్పి, పున్న వెంకటేశ్, భాస్కర్, ప్రవీన్, బాబు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

మురుగు.. పరుగు!

పట్టించుకోని అధికారులు



ముదిరాజ్ బస్తీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నుంచి నాగన్‌పల్లికి వెళ్లే దారిలో మురుగునీరు ఏరులై పారుతుంది. స్వచ్ఛతా హీ సేవ, స్వచ్ఛదనం–పచ్చదనం, స్వచ్ఛ సర్వేక్షణ్ తదితర పేర్లతో పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, చెత్తచెదారం తదితర అంశాలపై ప్రత్యేక డ్రైవ్‌లు పెడుతూ ఊకదంపుడు ఉపన్యాసాలు, ప్రతిజ్ఞలు చేయిస్తున్న మున్సిపల్ అధికార యంత్రాంగానికి రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు కనిపించడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముదిరాజ్ బస్తీ నుంచి సంగమేశ్వర ఆలయం వరకు మురుగునీరు రోడ్ల వెంట ప్రవహిస్తుండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నిండి తరుచూ పలుచోట్ల పట్టణంలోని రోడ్లపై ప్రవహిస్తుంది. సంబంధిత అధికారులు స్పందించి మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వేలంలో గణపతి లడ్డూ కైవసం



తలకొండపల్లి: వేలంలో గణపతి లడ్డూ దక్కించుకున్న గడ్డల నవీన్, తదితరులు



అబ్దుల్లాపూర్‌మెట్: లడ్డూతో శేఖర్‌గౌడ్

తలకొండపల్లి: మండల కేంద్రంలోని న్యూస్టార్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ మండపం వద్ద శనివారం రాత్రి వినాయక నిమ్మజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో నవీన్ పాల్గొన్ని రూ. 1,00,116కు లడ్డూ ప్రసాదం దక్కించుకున్నారు. కార్యక్రమంలో నరేష్, శ్రీకాంత్, హరీష్, ప్రవీణ్, కుమార్, నవీన్, శివ, రాము, మల్లేష్, భరత్, బన్నీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్‌లోని శ్రీద్వారకా షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో పాంచజన్య గణేష్ ఉత్సవ సమితి నెలకొల్పిన గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని రూ.1,00,001లకు వేలంలో డొంకని శేఖర్‌గౌడ్ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కాశీనాథుని సత్యనారాయణశర్మ, వంశీకృష్ణ శర్మలు పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు..

టమాట రూ. 35, వంకాయ రూ. 35, బెండ రూ. 35, పచ్చిమిర్చి రూ. 28, కాకర రూ. 48, బీర రూ. 50, క్యాబేజి రూ. 23, ఫ్రెంచి బీన్స్ రూ. 70, క్యారెట్ రూ. 45, దొండ రూ. 43–45, చిక్కుడు రూ. 80, గోకర రూ. 45, బీట్‌రూట్ రూ. 28, క్యాప్సికం రూ. 70, ఆలు రూ. 38, దోస రూ. 18, సొర రూ. 17, పొట్ల రూ. 18, ఉల్లిగడ్డ రూ. 54, చామగడ్డ రూ. 39. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి

చేవెళ్ల: ప్రతీ వ్యక్తి తమ జీవనశైలిలో మార్పులు చేసుకుంటే వ్యాధులు దరిచేరవని డా.విమలాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దేవునిఎర్రవల్లి సమీపంలోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా.. ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారికి జీర్ణవ్యవస్థ కేన్సర్‌ను నిర్ధారించే అన్ని రకాల పరీక్షలు చేశారు. అనంతరం విమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగానే జీర్ణవ్యవస్థ కేన్సర్లు వస్తాయని, వాటిని మార్పులు చేసుకుంటే మంచిదన్నారు. శరీరంలో ఎలాంటి మార్పులు కనిపించినా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో డా.దినేశ్‌రెడ్డి, డా.రోహన్‌రెడ్డి, డా.గౌరాంగ్, డా.మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

వనస్థలిపురం: భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎల్బీనగర్‌కు చెందిన కొంగరి అశోక్ నియమితులయ్యారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి అశోక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో భీమ్ ఆర్మీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి: సీపీఎం

ఎల్బీనగర్: ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య కోరారు. సీపీఎం వనస్థలిపురం శాఖ మహాసభను విజయవంతం చేయాలని ఎన్‌జీఓఎస్ కాలనీ బస్టాప్ వద్ద ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించి సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి ఆశయ సాధనాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటానికి బీజేపీ మతం రంగు పులుముతుందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అందజేసే వరకు ప్రజల తరపున పోరాడుతామన్నారు. కాశయ్య, సుమన్, లక్ష్మయ్య, రాధమ్మ, భా గ్యమ్మ, కోమలత, యాదయ్య పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేదే సీపీఎం

పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామెల్



జెండాను ఆవిష్కరిస్తున్న సామెల్

ఇబ్రహీంపట్నం: పేదల పక్షాన పోరాడేదే సీపీఎం పార్టేనని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామెల్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం అంబేడ్కర్ 3వ శాఖ మహాసభ స్థానిక వెంకటేశ్వరనగర్ వెంచర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, కూలీలు, పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఎంకు అండగా ఉండాలన్నారు. వార్డుల వారీగా ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ మహాసభలో భవిష్యత్ ప్రణాళిక రూపొందించి ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంకానున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు.

మహాసభ కార్యదర్శిగా మల్లెల్ల దశరథ...

అంబేడ్కర్ శాఖ 3వ మహాసభ కార్యదర్శిగా మల్లెల దశరథను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ తనకు ఈ పదవినిచ్చిన వారి ఆశలు వమ్ము చేయకుండా పార్టీ అభ్యున్నతికి శాయశక్తుల కృషిచేస్తానన్నారు. మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్, సభ్యులు ఏర్పుల వీరేశం, యెలమోని స్వప్న, షేపి ఉన్నిసా, చెనమోని శంకర్, నర్సింహ్మా, శుకూర్, సయ్యప్, ప్రదీప్, బంటి, ప్రమోద్‌లు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం తగదు

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప



యాచారం: బీఆర్ఎస్ సర్కార్ మాదిరిగానే ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడంలో రేవంత్‌రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే బీరప్ప పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2021 నుంచి నేటి వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాక పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఏర్పడిందన్నారు. నిధులు మంజూరు కాకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. బీటెక్ పూర్తి చేసిన విద్యార్థి ఎంటెక్ చేయలేకపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి సర్కార్ తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆమనగల్లు: పట్టణంలోని ఆలేటి నారాయణసాగర్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం ప్రజ్ఞ పబ్లిక్ ఉన్నత పాఠశాలలో 1994–95 బ్యాచ్ పదోతరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. వారివారి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుని సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ప్రజ్ఞపబ్లిక్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, మదన్‌మోహన్, ఉమారాణి, వెంకటాచారి, శాస్త్రీలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సీతయ్య, విజయ్‌మోహన్, ఏలె శివప్రసాద్, చిన్న శ్రీను, సంతోష్‌కుమార్, లావణ్య, వినీల తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతే లక్ష్యం

కౌన్సిలర్ కీర్తన

తుర్కయంజాల్: పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని కౌన్సిలర్ పుల్లగుర్రం కీర్తన విజయానందరెడ్డి తెలిపారు. ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని పలు చెరువుల వద్ద ఆదివారం పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కీర్తన తుర్కయంజాల్‌లోని మాసబ్ చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.



మాసబ్ చెరువు వద్ద స్వచ్ఛత హీ సేవలో కౌన్సిలర్ కీర్తన తదితరులు

నూతన కమిటీ ఏకగ్రీవం



నరేందర్‌రెడ్డి

మన్సూరాబాద్: హయత్‌నగర్ పరిధి కొలను శివారెడ్డినగర్ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలను నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొలను దేవేందర్‌రెడ్డి, జి.నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా సీహెచ్.మహేష్, జాయింట్ సెక్రటరీగా సీహెచ్.శ్రీనివాసారెడ్డి, ఐతరాజు రాజు, కోశాధికారిగా చంద్రయ్య, సభ్యులుగా నాగభూషణం, వెంకట్‌రెడ్డి, కేశవరెడ్డి, యాకుబ్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వెంకటేష్, సురేందర్‌రెడ్డి, లింగరాజు, నర్సింహా ఎన్నికైనట్లు అధ్యక్షుడు కొలను నరేందర్‌రెడ్డి తెలిపారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఆమనగల్లు: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించడంతో పట్టణంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. డీ82 కాల్వ నిర్మాణానికి ఆరేళ్లక్రితం పోలెపల్లి, సింగంపల్లి, మాడ్గుల మండలం దొడ్లపహాడ్, అప్పారెడ్డిపల్లి, నాగిళ్ల తదితర గ్రామాల్లో రైతుల భూములను సేకరించి కాల్వ నిర్మాణం చేపట్టారు. అప్పటి నుంచి రైతులు భూ నష్టపరిహారం కోసం ఎదురుచూశారు. నాలుగు రోజుల క్రితం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాల్వ నిర్మాణ పనులను పరిశీలిస్తుండగా రైతులు నష్టపరిహారం విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో దసరాలోపు పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ విషయం గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి భూ నష్ట పరిహారం గురించి మాట్లాడారు. వెంటనే సీఎం స్పందించి నష్టపరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమచేయించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై రాజీవ్‌చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, డీసీసీ అధికార ప్రతినిధి గూడురి శ్రీనివాస్‌రెడ్డి, బిక్యానాయక్, మోహన్‌రెడ్డి, బిచ్చానాయక్, మానయ్య, దనుంజయ, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, ఖాదర్, ఫరీద్, మహేశ్, అజీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులలో



మాడ్గుల: రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

మాడ్గుల: డీ82 కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయడంతో మాడ్గుల మండల కేంద్రంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లురవి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిద్దెరాములు, మసున విష్ణు, పర్వతాలు, మల్లేశ్, జంగయ్య, నర్సింహ, వెంకటయ్య, కృష్ణయ్య, ఈదమయ్య, వెంకటయ్య, జంగయ్య, శ్రీకాంత్, మహేశ్, మల్లేశ్, లింగం, రాజు, దుర్గయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.